క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



దుంపగడప రైల్వే గేటు వద్ద చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఆకివీడు: వేసవిలో దాహార్తి తీర్చడం అదృష్టమని పిల్లల వైద్యులు డాక్టర్ పీబీ ప్రతాప్ కుమార్ చెప్పారు. స్థానిక దుంపగడప రైల్వే గేటు వద్ద గురువారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వేసవి నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డి.రవితేజ, బి.రాంబాబు, సందక సూరిబాబు, బీవీ వర్మ, ఎస్కే వలీ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలతో కొత్త గ్రామాలు



లబ్ధిదారులను అభినందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు

పాలకోడేరు: జగనన్న కాలనీలతో కొత్త కొత్త గ్రామాలను నిర్మించిన ఖ్యాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. గురువారం విస్సాకోడేరు జగనన్న కాలనీని సందర్శించి, ఒక ఇంటిని ప్రారంభించారు. అక్కడ మంజూరు అయిన 96 మందికి ఇప్పటికే 72 మంది ఇళ్లు నిర్మించుకున్నారని సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెన్మత్స శ్రీనివాసరాజు, దుండి అశోక్ బాబు, చేబోలు వెంకట బాలాజీ, ఆరేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


త్వరలో రైల్వే గేటు వద్ద రోడ్డు పనులు

పాలకొల్లు సెంట్రల్: అతిత్వరలో పాలకొల్లు రైల్వే గేటు వద్ద రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించనున్నట్లు డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్‌టేటివ్ కమిటీ (డీఆర్‌యూసీసీ) సభ్యులు జక్కంపూడి కుమార్ తెలిపారు. గురువారం పట్టణంలోని రైల్వే గేటు వద్ద అధ్వానంగా ఉన్న రోడ్డు పనులు, గోరింటాడ గేటు వద్ద అప్రోచ్ పనులను రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఏ జాన్ విజయ్‌తో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో రైల్వే సిబ్బంది, బీజేపీ నాయకులు కొల్లి కొండప్రసాద్, కొణిజేటి గుప్త తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం

నరసాపురం: ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కారం కోసం మాదిగలు కలిసికట్టుగా పోరాడాలని ఎమ్మార్పీఎస్ ఏపీస్టేట్ వ్యవస్థాపకుడు ఉసురుపాటి బ్రహ్మయ్యమాదిగ పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బ్రహ్మయ్యమాదిగ మాట్లాడుతూ గత 28 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ అలుపెరుగని పోరాటం చేస్తుందని చెప్పారు. సమావేశంలో ముసూడి రత్నం మాదిగ, పులివెల చంటి, బాలం ప్రతాప్, ఉల్లంపర్తి బులినర్సు, యార్లగడ్డ రవి పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



రంజాన్ తోఫా వస్తువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నరసాపురం: ఎదుట వారి కష్టాల్లో పాలు పంచుకోమని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోమని ఇస్లాం ప్రబోధిస్తుందని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ బులిమస్తాన్ అన్నారు. రంజాన్ సందర్భంగా గురువారం బులిమస్తాన్ తన సొంత ఖర్చుతో పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. 600 మందికి బియ్యం, నూనె, ఇతర వంట సామగ్రి అందించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, చాగంటి సత్యనారాయణ, పప్పుల రామారావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, కౌన్సిలర్లు షేక్ యాకూబీ బీ, పతివాడ మార్కెండేయులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెనుగొండ: ఆచంట మృత్యుంజయ కో ఆపరేటివ్ బ్యాంక్‌లో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులకు అండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని బ్యాంక్ చైర్‌పర్సన్ వైట్ల శారదదేవి అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్, తహసీల్దారు ఓ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో డి జగన్నాథం పాల్గొన్నారు. అలాగే ములపర్రులోని హిందూ ముస్లిం వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సొసైటీ చైర్ పర్సన్ యాండ్ర మంగాదేవి ప్రారంభించారు. కొల్లాటి అబ్బులు, సంధ్య, యాండ్ర శ్రీను, కలగట్ల సాగర్ పాల్గొన్నారు.

ఆక్వా రంగానికి అండగా ప్రభుత్వం

ఎమ్మెల్యే శ్రీనివాస్

సాక్షి, భీమవరం: ఆక్వా రైతులకు ప్రభుత్వం అండగా నిలవడంతో నేడు ఆక్వా రంగంలో ఒడుదుడుకులు తగ్గాయని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఫిషరీస్ డెవలప్‌మెంట్ అధికారిణి లావణ్య ఆక్వాజోన్ పరిధిలోని రైతులకు సబ్సిడీ విద్యుత్ విషయమై చర్చించారు. 10 ఎకరాల్లోపు ఆక్వా సాగు చేసే ప్రతి రైతుకు విద్యుత్ యూనిట్ రూ.1.50 పైసలకే అందించడంతో 90 శాతం మంది రైతులకు మేలు జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. భీమవరం మండలంలో సుమారు 1,400 ఆక్వా విద్యుత్ సర్వీసులుండగా వాటిలో 10 ఎకరాల్లోపు రైతుల సర్వీసులు 1,089 వరకు ఉన్నాయని చెప్పారు. వీటన్నింటికీ సబ్సిడీ విద్యుత్ వర్తిస్తుందన్నారు. గతంలో ఆక్వాజోన్ పరిధిలోని ఐదెకరాల్లోపు విస్తీర్ణంలో రైతులకు మాత్రమే విద్యుత్ సబ్సిడీ వర్తించేదని గుర్తుచేశారు. కరోనా సమయంలో కూడా రొయ్యల కొనుగోలుపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొందని చెప్పారు. ప్రభుత్వం వరి, ఆక్వా రైతులకు గిట్టుబాటు ధర లభించే విధంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేయడం వల్లే సీఎం జగన్ ప్రజల మన్ననలను పొందుతున్నారని ఎమ్మెల్యే వివరించారు.



ఆర్‌అండ్‌బీ అధికారులతో మాట్లాడుతున్న శ్రీనివాస్



మత్స్యశాఖ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

రోడ్ల మరమ్మతులను వేగవంతం చేయాలి

సాక్షి, భీమవరం: భీమవరం నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. రోడ్ల మరమ్మతు పనులు తీరును డీఈ రామరాజు, ఏఈ శ్రీనివాస్‌లను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో పనులను వేగవంతం చేసి నాణ్యతతో త్వరితగతిని పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి పాల్గొన్నారు.

కొట్టి గాయపరిచారని ఫిర్యాదు

పాలకోడేరు: సంఘ పెద్దల సమక్షంలో తనను కొట్టి గాయ పరిచారని వచ్చిన ఫిర్యాదు మేరకు కొంత మందిపై కేసు నమోదు చేసినట్లు పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం మోగల్లు శివారు గుత్తులవారిపాలేనికి చెందిన ఒక సంఘం పెద్దలు బుధవారం రాత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంలో గుత్తులు సాయిబాబాను అదే గ్రామానికి చెందిన గుత్తులు బాలకృష్ణ, సత్యవతితో పాటు మరో ఇద్దరు కొట్టిగాయపరిచారు. దీంతో బాధితుడు చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరాడు. ఆస్పత్రి వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పాలకోడేరు పోలీసులు తెలిపారు.

జూదరుల అరెస్టు

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ కొత్తపూసలమర్రు గ్రామంలో పేకాట శిబిరంపై గురువారం దాడిచేసి ఐదుగుర్ని అదుపులోకి తీసుకున్నట్టు ఎస్సై డి.మోహన్‌రావు తెలిపారు. వారి నుంచి రూ.2,020 స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

గ్రామ సచివాలయం ప్రారంభం



విస్సాకోడేరు సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

పాలకోడేరు: మండలంలోని విస్సాకోడేరులో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని గురువారం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి మంత్రి జోగి రమేష్ ప్రారంభించారు. తొలుత గ్రామంలో మంత్రి రమేష్ కు పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. సచివాలయం సమీపంలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు, డీసీసీబీ చైర్మన్‌పీవీఎల్, నరసింహరాజు, పాతపాటి శ్రీనివాసరాజు (వాసు), ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు, చేకూరి నరేంద్ర రాజు, వైస్ ఎంపీపీ లు షోడదాసి నరేష్, ఆదాడ లక్ష్మీ తులసి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు డాక్టర్ డీఆర్ స్వర్ణలత, దుండి అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోండి

ఎంపీపీ విజయ నరసింహరాజు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పేరిచర్ల



హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

భీమవరం అర్బన్: వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ అధ్యక్షత వహించి మాట్లాడారు. గ్రామాల్లో మంచి నీటి చెరువుల వద్ద పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. గునుపూడి సౌత్ డ్రెయిన్‌లోకి ఉప్పునీరు రాకుండా మొగలో క్రాస్ బండ్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలన్నారు. పేదలు ఇళ్లు నిర్మించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. యనమదుర్రు డ్రెయిన్‌పై నాలుగు బ్రిడ్జీలకు అప్రోచ్‌ల నిర్మాణానికి రూ.36 కోట్లు, తాడేరు వంతెన నిర్మాణానికి రూ.2 కోట్ల 30 లక్షలు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మంజూరు చేయించారని తెలిపారు. పదెకరాల్లోపు సాగుచేసే ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ వర్తింపజేస్తున్నట్టు చెప్పారు. మండల వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ దాళ్వాలో 8,887 ఎకరాలు సాగు చేశారని, ఎకరానికి 45 నుంచి 60 బస్తాలు వరకు దిగుబడి వస్తుందన్నారు. ఇప్పటి వరకు 400 టన్నుల ధాన్యం ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేశామని తెలిపారు. సబ్సిడీ ద్వారా ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, కోత యంత్రాలకు ఈ నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎంఈఓ బి.వినాయకుడు మాట్లాడుతూ మండలంలోని 63 ప్రైమరీ 12 హైస్కూళ్లకు పేజ్-2లో 38 పాఠశాలల్లో నాడు నేడు నిధులు రూ.3.90 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. మండల పశువైద్యాధికారి పి.పుండరీబాబు మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా వ్యాక్సిన్లు, గొర్రెలు, మేకలకు నట్టల వ్యాధి సోకకుండా మందులు అందజేస్తున్నామని తెలిపారు. ఆర్‌అండ్‌బీ ఏఈ శ్రీనివాస యాదవ్, హౌసింగ్ ఏఈ శశికుమార్, ఇరిగేషన్ ఏఈ ప్రసాదరాజు, మెడికల్ అధికారిణి అరుణకుమారి, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి లక్ష్మీకాంతం తమ శాఖల్లోని అభివృద్ధి పనులను వివరించారు. సమావేశంలో తహసీల్దార్ వై.రవికుమార్, ఎంపీడీఓ రామచంద్ర ప్రభు, వైస్ ఎంపీపీ తిరుమాని గంగా భవాని, కో ఆప్షన్ సభ్యులు బద్దా శాంతారామ్, సర్పంచ్‌లు కోళ్ల బాలకృష్ణ, జల్లా కొండయ్య, బొడ్డు రేవతి, ఎంపీటీసీ సభ్యులు బొమ్మిడి కొండరాజు తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా జగనన్నే మా భవిష్యత్తు



వీరవాసరంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం



ఉండిలో నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వీరవాసరం: మండలంలో జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం 14వ రోజు గురువారం వేడుకగా నిర్వహించారు. గ్రామ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో వీరవాసరం, రాయకుదురు, మడుగు పోలవరం, నేలపోగుల, తోలేరు, అండలూరు, నవుడూరు, బలుసుగొయ్యలపాలెం, పంజా వేమవరం, చింతలకోటి గరువు, వీరవల్లివారిపాలెం, తోకలపూడి, వడ్డిగూడెం, మత్స్యపురి, మత్స్యపురిపాలెం, తోకలపూడి, నందమూరి గరువు ,పెరికిపాలెం, బొబ్బనపల్లి, మెంటేపూడి తదితర గ్రామాల్లో కోలాహలంగా నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగ క్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తోన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు ప్రజలంతా మద్దతు ప్రకటించడం అభినందనీయమన్నారు. ఆయా కార్యక్రమాల్లో జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, గూడూరి ఓంకార్, గొలగాని సత్యనారాయణ, గద్దం భారతి, చికెలే మంగతాయారు, పంజా ప్రసాదు, పోలిశెట్టి సత్యనారాయణ, పి.శివన్నారాయణ, నేతలు జ్ఞాన సుందరరాజు, గద్దం భాస్కరరావు, బొల్లంపల్లి శ్రీనివాస్ చౌదరి, నూకల కనకారావు, వేగేశ్న వర్మరాజు, కోడే అప్పారావు, కోడే వరలక్ష్మి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్

ఉండి: మండలంలోని గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాలతో పాటు ఉండిలోని పలు ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్ళి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.గత నాలుగేళ్ళల్లో వారు పొందిన లబ్ధి వివరాలను ప్రతీ కుటుంబానికి వివరించారు. అనంతరం ప్రజాసర్వేను నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షుడు కరిమెరక చంద్రరావు, కరిమెరక శివనాగరాజు, బడుగు బాలాజీ, గలావిల్లి ధనుంజయ, మునుకోలు సింహాచలం, శేషాద్రి శ్రీను, అంగర సునీల్, కన్నా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనలో దేశం అధోగతి



వీరవాసరంలో వామపక్షాల ప్రచార భేరి

వీరవాసరం: ప్రధాని మోదీ పాలనలో దేశం అధోగతి పాలైందని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం విమర్శించారు. సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార భేరి యాత్ర ముగింపు సభ వీరవాసరంలో సీపీఎం మండల కన్వీనర్ పోతుల మృత్యుంజయ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఉపయోగించి ఎన్నికల్లో గెలిచిన బీజేపీ, కాంగ్రెస్ హయాంలో కన్నా దేశాన్ని మరింత దిగజార్చిందని ఆరోపించారు. నూతన విధానం తీసుకొచ్చి పేద, మధ్య తరగతి వారికి విద్యను దూరం చేసే కుట్ర బీజేపీ చేస్తోందన్నారు. రాష్ట్ర విభజన హామీలు, ప్రత్యేక హోదా, రైల్వే జోన్, కడప ఉక్కు పరిశ్రమ, పోలవరం ప్రాజెక్టుకు నిధులు విషయాన్ని మర్చిపోయిందని వాపోయారు. విశాఖ ఉక్కును నష్టాల సాకు చూపి కార్పొరేట్లకు అప్పగించే పనికి పూనుకుందని విమర్శించారు. ఇకపై కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే అర్హత లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ఆందోళన చేస్తోన్న టీడీపీ కేంద్రం ప్రభుత్వం చేస్తోన్న అన్యాయాలపై మిన్నకుండిపోవడం రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేసినట్టే అని వివరించారు. రాష్ట్రానికి న్యాయం చేయాలంటూ జరిగే పోరాటాల్లో టీడీపీ కలిసిరాకపోవడం, రాష్ట్రానికి జరుగుతోన్న అన్యాయంపై జనసేన కూడా ప్రశ్నించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో మల్లుల సీతారాం ప్రసాద్, జేఎస్‌పీ గోపాలన్, జుత్తిగ నరసింహమూర్తి, కేతా జ్యోతి బసు, తాళ్లూరి రాము, యండమూరి సుబ్బారావు, పాలా కోటేశ్వరరావు, అయినపూడి బాబురావు, యాళ్లబండి నారాయణ మూర్తి, తోట నర్సింహారావు, జుత్తిగ సాంబియమ్మ, బొంతు రామారావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గద్దె దించితేనే ఉపాధి అవకాశాలు

సాక్షి, భీమవరం: ఉపాధి అవకాశాలు రావాలంటే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ, సీపీఎంలు పిలుపునిచ్చాయి. ప్రచారభేరిలో భాగంగా గురువారం భీమవరంలో సీపీఎం పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు, ఎం.వైకుంఠరావు మాట్లాడారు. బీజేపీ తొమ్మిదేళ్ల పాలనలో ఒక్క హామీని కూడా అమలు చేయకపోగా, ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో డి.నాగు, కె.కృష్ణ, చెల్లబోయిన వెంకటేశ్వరరావు, డి.త్రిమూర్తులు, కోదండం తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆకివీడు నగర పంచాయతీ సమావేశం

ఆకివీడు నగర పంచాయతీ సర్వ సభ్య సమావేశం శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందని చైర్‌పర్సన్ జామి హైమావతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిల్ సభ్యులు తప్పకుండా హాజరుకావలని, అజెండాలోని అంశాలు, పట్టణంలోని అభివృద్ధి, సమస్యల్ని సమీక్షిస్తామని పేర్కొన్నారు.

నాటుసారా స్వాధీనం

పాలకోడేరు: మోగల్లు పంచాయతీ పరిధిలోని గుత్తుల వారి పాలెంలో కౌరు వెంకటేశ్వరరావు నాటు సారా కాస్తున్నారని అందిన సమాచారం మేరకు పాలకోడేరుఎస్సై నాళం శ్రీనివాసరావు గురువారం దాడి చేశారు. ఈ దాడిలో లీటరు నాటు సారాను స్వాధీనం చేసుకుని వెంకటేశ్వరరావు పై కేసు నమోదు చేశారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

నరసాపురం: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం వైఎన్ కళాశాలలో పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సైంటిస్ట్ రంగిసీడి సుబ్బారావు, స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సాయికిరణ్మయి, వైఎన్ కళాశాల హెచ్‌ఆర్‌డీ సెంటర్ కన్వీనర్ డాక్టర్ చినిమిల్లి శ్రీనివాస్ తదితరులు విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ముందుగా విద్యార్థులు లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని వాటికి తగ్గట్టుగా ఇంటర్మీడియట్‌లో కోర్సుల ఎంపిక చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఎండీ జాన్, పి.వాసు పాల్గొన్నారు.

అండలూరులో తాగునీటికి కటకట



అండలూరు చెరువులో నీరు తెచ్చుకుంటున్న మహిళలు

వీరవాసరం: మండలంలోని అండలూరు గ్రామంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన మంచి నీరు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశిస్తున్నప్పటికీ అధికారులు ఆ దిశగా అడుగులు వేయడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. అండలూరు గ్రామంలో నాలుగు రోజుల నుంచి నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో రెండు వాటర్ ట్యాంకులు ఉండగా ఒక ట్యాంక్ మోటర్‌కు మరమత్తులు చేపట్టారు. మరో ట్యాంక్ నీరు గ్రామస్తులకు చేరడంలేదు. దీంతో ప్రజలు గ్రామంలో పెద్దచెరువు వద్దకు వెళ్లి నీరు తోడుకు తెచ్చుకోవాల్సి వస్తోంది. ఈ చెరువు చాలా లోతెక్కువగా ఉండడం, గతంలో ఈ చెరువులో ఒకరు కాలుజారి ప్రాణం కోల్పోడం వంటి కారణాలతో ప్రజలు నీరు తెచ్చుకునేందుకు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించాలని, మంచినీరు అందించేందుకు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉత్సాహంగా స్పెల్ బీ పోటీలు



దుంపగడప వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పెల్ బీ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆకివీడు: కవి, రచయిత విలియం షేక్స్‌స్పియర్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని దుంపగడప గ్రామంలోని వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం విద్యార్థులకు స్పెల్-బీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.సుజాత మాట్లాడుతూ స్పెల్-బీ కార్యక్రమాలు అగ్రరాజ్యం అమెరికాలో అధికంగా జరుగుతాయని చెప్పారు. విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై పటుత్వానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు. పోటీల్లో 15 మంది విద్యార్థులు పాల్గొనగా, ఆంగ్ల పదాలకు స్పెల్లింగ్‌లను సమయానికి ముందుగానే చెప్పి బీఎస్సీ ద్వితియ సంవత్సరం విద్యార్థిని ముద్దే ఇందు సత్య శ్రీ ప్రథమ స్థానంలో నిలవగా, ద్వితీయ స్థానంలో బీకాం ద్వితియ సంవత్సరం విద్యార్థిని మూలా మీనాక్షి గెలుపొందినట్లు ప్రిన్సిపాల్ సుజాత చెప్పారు. వీరికి ఈ నెల 23న ఆంగ్ల భాషా దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గెల్లు సంజీవరాజు, భార్గవి, సాయి సుప్రజ, జీ.నాగ లక్ష్మీ పావని పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆకివీడు వారు నాకిచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది ఏమనగా ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీ సోమిశెట్టి ఇంద్రయ్య తండ్రి వుల్లయ్య మార్టుగేజ్ చేయటానికి అంగీకరించారు. సదరు ఆస్తిపై ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నా ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో తెలియజేయవలెను. తరువాత వచ్చిన అభ్యంతరములు స్వీకరించబడవు. ఉండి సబ్‌రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నం.1401/2022 ఆర్.యస్.నం. 222/4, 5 & 7లో 387-2.00 చ.గ. పాములపర్రు, ఉండి మండలం స్థలానికి హద్దులు : తూర్పు : దారి, పడమర : యడవల్లి నాగేశ్వరరావు తదితర్ల భూములు, ఉత్తరం : కమ్ముల శ్రీనివాసరావు స్థలం, దక్షిణం : యడవల్లి నాగేశ్వరరావు తదితర్ల భూములు.

పి.డి.యస్.వి.బాలాజీ, బి.కాం.,బి.ఎల్., అడ్వకేటు, పాలకొల్లు, సెల్ : 94904 33732

నూతన టెక్నాలజీపై శిక్షణ



ఎస్ఆర్‌కేఆర్ కళాశాలలో వర్క్‌షాప్‌లో పాల్గొన్న ప్రతినిధులు

సాక్షి, భీమవరం: నూతన టెక్నాలజీతో విద్యా, ఉపాధి రంగాల్లో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేయాలని స్థానిక ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.జగపతి రాజు అన్నారు. కళాశాల టెక్నాలజీ సెంటర్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ సంయుక్త ఆధ్వర్యంలో ఫ్రీడం ఫెస్ట్ పేరిట నిర్వహించిన వర్క్‌షాప్‌లో గురువారం ఆయన మాట్లాడారు. తమ కళాశాలతోపాటు పట్టణంలోని ఇంజినీరింగ్ కళాశాల నుంచి సుమారు 450 మంది విద్యార్థులు పాల్గొన్నట్టు చెప్పారు. స్వేచ్ఛ ఫౌండేషన్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ నిపుణులు శ్రీపతి రాయ్, లక్ష్మణ్, నాగరాజు, రూపేష్ వివిధ అంశాలపై దాదాపు 11 నూతన టెక్నాలజీలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారని తెలిపారు. స్వేచ్ఛ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామాల్లోని హైస్కూళ్లకు వెళ్లి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో టెక్నాలజీ సెంటర్ హెడ్ ఎం.గోపాలకృష్ణమూర్తి, వి.చంద్రశేఖర్, ఎం.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

పాలకొల్లు సెంట్రల్: తాము చదువుకునే రోజుల్లో చదువుతోపాటు సమాజంలో ఎలా ఉండాలి ఎలా సేవలందించాలి? అనే అంశాలపైనా అవగాహన కల్పించే వారని మునిసిపల్ కమిషనర్ బి.ఆర్.ఎస్ శేషాద్రి తెలిపారు. గురువారం స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ శేషాద్రి మాట్లాడుతూ చదువుతోపాటు సమాజాభివృద్ధికి ఎలా ఉపయోగపడాలనే అంశాలపైనా విద్యార్థులు అవగాహన చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వై.వి జానకిరామ్ పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం: గత వారం రోజులుగా సాగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు ముగిశాయి. గురువారం పట్టణంలోని అగ్నిమాపకశాఖ కేంద్రం వద్ద ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. నరసాపురం అగ్నిమాపకశాఖ అధికారి పి.రామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని దంపతులు హాజరయ్యారు.

నేడు దొడ్డిపట్లలో ఎంపీ చంద్రబోస్ పర్యటన

యలమంచిలి: దొడ్డిపట్ల గ్రామంలో శుక్రవారం జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం, 'జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్'కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, సచివాలయ కన్వీనర్ల మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించడానికి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ వస్తున్నారని వారు వివరించారు.